భం గురువాణి

UNIVERSAL FAITH IS OUR RELIGION
UNIVERSAL BROTHERHOOD IS OUR GOAL
SARVA DHARMA NILAYAM

మార్చి 27, 2025 సంచిక : 244

# పని చేయడంలో ఆనందం వెతకండి

పని చేయటం యందు ఆసక్తిని చూపించు, ఆనందించు, ఫలితం గూర్చి నీవు ఆలోచన చేయవద్దు అని వేదాంతం చెబుతుంది. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న మహాత్ములు మహాయోగులు కూడా చెబుతారు. దీనికి ఒక చిన్న దృష్టాంతాన్ని ఒక చిన్న కథ రూపంలో చెబుతాను వినండి.

ఒకసారి ఒక నదికి ఒక చెరువుకు తగాదా వచ్చింది. ఓ నదీ! నీకు బుద్ధి లేదు. ఎందుకంటే నీ నీటినంతా సముద్రానికి ఇస్తున్నావు. దీనికి ప్రతిఫలంగా సముద్రుడు నీకేమి ఇస్తున్నాడు? సముద్రానికి ఏమైనా కృతజ్ఞత ఉందా? సముద్రుడు కృతఘ్నుడు. నీవు ఇంతటి తియ్యటి నీళ్ళను



ఇచ్చినప్పటికిని సముద్రుడు తన ఉప్పు గుణాన్ని కోల్పోతున్నాడా? లేదే? పోనీ నీవు ఇన్ని నీళ్ళు ఇస్తున్నావు కదా! అతడు తన ఎత్తునైనా పెంచుకొంటున్నాడా, అదీ లేదే! అని చెరువు నదిని అడుగుతుంది.

అందుకు నది ఇలా ఉంటుంది. ఓ చెరువా! కృషి చేయడంలో నాకు ఆనందం ఉంది, పని చేయడంలో నాకు ఆనందం ఉంది. దాని యొక్క ఫలితం గురించి ఆలోచన చేయడం లేదు. దాని ఫలితం గురించి ఆలోచించే సమయం కూడా నాకు లేదు. ఇచ్చుకొనేది నాకు తెలుసు, పుచ్చుకొనేది నాకు తెలియదు. రాత్రింబవళ్ళు ఇచ్చుకొనే దానిలోనే నేను ఆనందం పొందుతున్నాను. అని నది సమాధానం చెబుతుంది.

తరువాత 5,6 నెలలకు ఆ చెరువులోని నీళ్ళు



తగ్గిపోయినాయి. చెరువు తన నీటిని ఎవ్వరికీ దానం చేయలేదు. చెరువులో పురుగులు పడినాయి, దుర్గంధం అయింది. ఆ నీళ్ళు పనికిరాకుండా పోయినాయి. అయితే నది యొక్క పుట్టుక స్థానం ఎండిపోలేదు. నిత్యం నీళ్ళు పారుతున్నాయి. వాటిని సముద్రానికి ఇస్తూనే ఉన్నాడు.

కనుక శిష్యభక్తాదులారా! **స్వార్థమున్నంతవరకూ మీరు ఏమీ సాధించలేరు.** నిస్వార్థంగా త్యాగధనులుగా పని చేయడంలో, కృషి చేయడంలో ఆనందాన్ని వెతుక్కుంటూ ఆధ్యాత్మిక క్షేత్రంలో ముందుకు సాగండి.

